క్లుప్తంగా

వడ్డీ లేకుండా ఇంటి పన్ను చెల్లించండి

చీమకుర్తి: వడ్డీ లేకుండా ఇంటి పన్ను చెల్లించే అవకాశాన్ని చీమకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని గృహ యజమానులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎస్.ఈశ్వరరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వడ్డీ లేకుండా పన్ను వరకు మాత్రమే చెల్లించే విధంగా ప్రభుత్వం జీఓ జారీ చేసినట్లు చెప్పారు. చీమకుర్తి పట్టణంలో రూ.2.76 కోట్ల పన్ను చెల్లించాల్సి ఉండగా, ఇప్పటి వరకు రూ.2.07 కోట్లు వసూలు చేసినట్లు తెలిపారు. మిగిలిన రూ.69 లక్షలు వసూలు చేసేందుకు మున్సిపల్ కార్యాలయంలోని సిబ్బందిని బృందాలుగా ఏర్పాటు చేసి నూరు శాతం వసూలుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

ఒంగోలు రూరల్ : హైస్కూలు విద్యే భవిష్యత్తుకు సోపానమని మండలంలోని ముక్తినూతలపాడు వైఎస్సార్ సీపీ యువనేత, పారిశ్రామికవేత్త రాయపాటి వినయ్ అన్నారు. పాఠశాల హెచ్ఎం దేవసేన అధ్యక్షతన పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అయిన రైటింగ్ ప్యాడ్లు, పెన్నులు, జామెంట్రీ బాక్స్, పరీక్ష లాగరథమ్ టేబుల్స్, వాటర్ బాటిల్స్‌ను గురువారం వినయ్ అందజేశారు.

పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు



విద్యార్థులకు బహుమతులిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ కోట్లింగం

చీమకుర్తి: పేర్నమిట్ట సుబ్బయ్య స్కూలులో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం ఘనంగా వీడ్కోలు పలికారు. ప్రీ పబ్లిక్ పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులకు బహుమతులు అందించారు. రానున్న పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బీ కోట్లింగం, సలహాదారుడు వెంకటేశ్వరరావు, స్థానిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సక్రమంగా ఓటు వెయ్యాలి



ఈవీఎంల గురించి వివరిస్తున్న దామరాజు క్రాంతికుమార్

ఒంగోలు సెంట్రల్: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలకు సంబంధించి ఓటు హక్కును ఈవీఎంలో సక్రమంగా వేసే విషయంపై గురువారం ప్రజలకు అవగాహన కల్పించారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి దామరాజు క్రాంతికుమార్, ఎస్ఓ కిరణ్‌కుమార్, సీపీఓ వి.హనుమంతరావు, బీఎల్ఓ రమణయ్య పాల్గొని ఒంగోలు లాయర్‌పేట పోలింగ్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు అవగాహన కల్పించారు. బ్యాలెట్, కంట్రోల్ యూనిట్స్, వీవీ ప్యాడ్ పనిచేసే విధానం గురించి వివరించారు. అవగాహనతో ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలి

ఒంగోలు టౌన్: ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న పర్మినెంట్, కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కోరారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం కమిషనర్ జస్వంతరావుకు వినతిపత్రం అందజేశారు.

అభివృద్ధి చేశా.. మళ్లీ గెలుస్తా

- ప్రజల సహకారంతో విజయం సాధిస్తా
- ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి
- హౌసింగ్ బోర్డులో పార్కు నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒడా చైర్‌పర్సన్ మీనావెంకట్రావు, తదితరులు

ఒంగోలు టౌన్: నగరాన్ని అభివృద్ధి చేస్తున్నాను, రానున్న ఎన్నికల్లో ప్రజల మద్దతుతో మళ్లీ గెలుస్తాను అని ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నగరంలోని 19వ డివిజన్ హౌసింగ్ బోర్డుకాలనీలో పార్క్ నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ నగరంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని టీడీపీ నాయకులు విమర్శలు చేస్తున్నారని, అభివృద్ధి పనులు చేస్తుంటే చూసి సహించలేకపోతున్నారని విమర్శించారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా కోర్టులకు వెళ్లి అడ్డుకున్నారని, ఇప్పుడు ప్రభుత్వం పొలాలు కొని ఇళ్ల స్థల పట్టాలు ఇస్తుంటే దొంగపట్టాలు ఇస్తున్నారంటూ రకరకాలుగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు అమాయకులు కాదని, వారికి అంతా తెలుసని బాలినేని అన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎలాంటి అభివృద్ధి చేయకుండా ఇప్పుడు విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. టీడీపీ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరిగిందో, ఇప్పుడు వైఎస్సార్ సీపీ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరిగిందో ప్రజలు బేరీజు వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నగరాభివృద్ధికి ఉడా నిధులు కేటాయించిందని కార్పొరేటర్ చిన్నారి పట్టుబట్టి పనులు చేయిస్తున్నారని తెలిపారు. ఒక్క 19వ డివిజన్లోనే ఈ నాలుగున్నరేళ్లలో 10 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. వాసన్న సూచనలు, సలహాలతో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ నిధులతో నగరంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఒడా చైర్‌పర్సన్ సింగరాజు మీనాకుమారి తెలిపారు. రూ.2.20 కోట్లతో సమ్మర్ స్టోరేజీ ట్యాంక్‌ను ఆధునికీకరించామని, రూ.20 లక్షలతో డివైడర్లను ఆధునికీకరించినట్లు వివరించారు. ఇప్పుడు నగరంలోని వివిధ డివిజన్లలో పార్కులను సుందరీకరించడం, అభివృద్ధి పనులు చేపట్టడం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలంతా గమనించి రానున్న ఎన్నికలలో వాసన్నను మళ్లీ గెలిపించాలని, అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగించేందుకు సహకరించాలని కోరారు. గతంలో కూడా అడిగిన వెంటనే ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పార్క్ అభివృద్ధికి ఒడా చైర్‌పర్సన్‌తో మాట్లాడి రూ.63 లక్షలు మంజూరు చేయించారని 19వ డివిజన్ కార్పొరేటర్ ఈదర వెంకట సురేష్ (చిన్నారి) తెలిపారు. ఈ నిధులతో పార్క్‌లో వాకింగ్ ట్రాక్, పిల్లలకు ఆటపరికరాలు, పార్క్ చుట్టూ ప్రహరీ నిర్మాణంతో పాటు పార్క్ సుందరీకరణ, అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. 2019 నుంచి నేటి వరకు ఈ నాలుగున్నరేళ్లలో తన డివిజన్‌లో రూ.10 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. డివిజన్ అభివృద్ధికి సహకారం అందించిన ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో డివిజన్ ప్రజలంతా వాసన్నకు అండగా నిలుస్తారని, 25 వేలకుపైగా మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు, కార్పొరేటర్ యనమల నాగరాజు, పార్టీ డివిజన్ అధ్యక్షుడు రాజేష్, శౌర్యులు, సాయి, ఖాశీం, రాజ్యలక్ష్మి, పద్మజ, వెంకటరెడ్డి, హరిబాబు, కరుణాకర్, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు. పలువురు ప్రజలు బాలినేనిని కలిసి వినతిపత్రాలు అందజేశారు.



వైఎస్సార్ సీపీలోకి పార్టీ కండువాలు వేసి ఆహ్వానిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

వైఎస్సార్ సీపీలోకి భారీగా చేరికలు

- పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన మంత్రి మేరుగు నాగార్జున

చీమకుర్తి: ఒంగోలు కార్పొరేషన్‌లోని 42వ డివిజన్ పేర్నమిట్టలో టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలు గురువారం రాత్రి జిల్లా ఇన్‌చార్జి మంత్రి, వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త మేరుగు నాగార్జున ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి మంత్రి చేతుల మీదుగా పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. 15 కుటుంబాలకు చెందిన మద్దిరాల నరసింహ, పతకమూరి చెంచయ్య, మిడసల శేషయ్య, సత్తల రామాంజీ, మార్పుడి కిరణ్, దారా దావీద్, డీ నాయుడు, కిరణ్, కశ్యపాల్, పీ చిన్న, నాగరాజు, వెంకటేష్, కే రమేష్, డీ రామారావు వైఎస్సార్ సీపీలో చేరిన వారిలో ఉన్నారు.

కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, దుంపా యలమందారెడ్డి, కార్పొరేటర్లు నూకతోటి ఈశ్వరరావు, గోలి తిరుపతిరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

జనసేన నుంచి వైఎస్సార్ సీపీలోకి 30 మంది యువత



వైఎస్సార్ సీపీలో చేరుతున్న యువకులకు కండువాలు వేసి ఆహ్వానిస్తున్న బాలినేని ప్రణీత్‌రెడ్డి

ఒంగోలు: జనసేన నుంచి 30 మంది యువకులు గురువారం వైఎస్సార్ సీపీలో చేరారు. స్థానిక 16వ డివిజన్ బాలాజీనగర్‌లో పీఎస్ఎస్ఆర్ వాసన్న యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో పార్టీలోకి చేరేందుకు వచ్చిన వారికి వైఎస్సార్ సీపీ యువ నాయకుడు బాలినేని ప్రణీత్‌రెడ్డి వైఎస్సార్ సీపీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రణీత్‌రెడ్డి మాట్లాడుతూ లంచాలకు తావులేని వ్యవస్థను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల నగదు ఇతరులతో సంబంధం లేకుండా నేరుగా అర్హులైన ప్రజల బ్యాంకు ఖాతాల్లోనే జమవుతుందన్నారు. ఇందుకు సచివాలయ వ్యవస్థ, వలంటరీ వ్యవస్థ అందిస్తున్న విధానం కావాలో.. లేక గత టీడీపీ ప్రభుత్వం మాదిరి లంచాలు లేనిదే పనులు చేయని జన్మభూమి వ్యవస్థ కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. గత ప్రభుత్వానికి, మన ప్రభుత్వానికి తేడాను ఎవరికి వారు ఆత్మ పరిశీలన చేసుకుని ఒక నిర్ణయానికి రావాలన్నారు. ఇళ్లు లేని నిరుపేదలకు 25 వేల పట్టాలు అందించామని, ఇంకా ఎవరికైనా పట్టాలు రాకపోతే వారికి అర్హత ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వారికి రెండో విడతలో తప్పనిసరిగా ఇంటి స్థల పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో 16వ డివిజన్ కార్పొరేటర్ శ్రీరామ నాగభూషణం మాట్లాడుతూ జనసేన నుంచి వైఎస్సార్ సీపీలోకి యువత చేరడం అభినందనీయమని అన్నారు. అదే విధంగా రక్తదానం చేసిన ప్రతి ఒక్క యువతకు అభినందనలు తెలిపారు. పార్టీ డివిజన్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు, ఎస్టీ సెల్ నగర అధ్యక్షుడు గాలేటి వెంకటేశ్వర్లు, కార్యదర్శి గొట్టిముక్కల అంజయ్య, నామాల ఇసాక్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు పిడమర్తి గోపి, వాకా కృష్ణారెడ్డి, సూర్య బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి కరుణాకర్, ప్రేమ్, వంశీ, రవి, సురేష్, నాగరాజు, చక్రవర్తి, సుబ్బారావు, పల్లంశెట్టి రఘు తదితరులు పాల్గొన్నారు.

జాతి గర్వించదగిన నేత.. పీవీ

- ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి



పీవీ నరసింహారావు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, తదితరులు

ఒంగోలు మెట్రో: యావత్ భారత జాతి, అందులోనూ తెలుగువాళ్లు గర్వించదగిన మహానేత, మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు అని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కొనియాడారు. ఒంగోలులోని రంగారాయుడు చెరువు వద్ద పీవీ నరసింహారావు కాంస్య విగ్రహాన్ని గురువారం రాత్రి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలినేని మాట్లాడుతూ భారత దేశానికి ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చిన ఘనుడు.. పీవీ అని అన్నారు. నేడు భారత దేశం ఆర్థికంగా పరిపుష్టిగా ఉందంటే నాడు పీవీ వేసిన బాటలే కారణమని పేర్కొన్నారు. నేడు డ్వాక్రా గ్రూపులకు నాడు ఆయన అంకురార్పణ చేశారని గుర్తుచేశారు. బహుభాషా కోవిదుడైన పీవీ నరసింహారావును నేడు అందరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఒంగోలు నగరంలో పీవీ నరసింహారావు విగ్రహాన్ని నెలకొల్పడానికి ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రధాన కారణమని అన్నారు. విగ్రహానికి కావాల్సిన నిధులను సంపూర్ణంగా బాలినేని అందజేశారని కృతజ్ఞతలు తెలియజేశారు. ముందుగా మఠంపల్లి దక్షిణామూర్తి ఆధ్వర్యంలో పీవీ విగ్రహావిష్కరణ క్రతువులను ఎమ్మెల్యే బాలినేని చేత చేయించారు. విగ్రహాన్ని నెలకొల్పినందుకు యావత్ బ్రాహ్మణ సమాజం ఎమ్మెల్యే బాలినేనికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, ఒడా చైర్‌పర్సన్ మీనాకుమారి, డిప్యూటీ మేయర్లు వెలనాటి మాధవరావు, వేమూరి బుజ్జి, కార్పొరేటర్లు ఆదిపూడి శాండిల్య, నీలంరాజు సరోజ, బేతంశెట్టి శైలజ, తాడి కృష్ణలత, బ్రాహ్మణ పెద్దలు ఉప్పుగుండూరి శ్రీనివాసరావు, గంజాం శ్రీనివాసమూర్తి, గడియారం సుబ్బయ్యశర్మ, మైనంపాటి సాయికుమార్, నీలంరాజు రాఘవ, మహంకాళి శేషయ్య, మద్దులూరి హరి, చుండి బాలాజీ, ముక్తినూతలపాటి వాసు, తదితరులు పాల్గొన్నారు.

డివైడర్ నిర్మాణానికి బాలినేని భూమి పూజ



కొత్తపట్నంలోని బస్టాండ్ సెంటర్‌లో డివైడర్‌కు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

కొత్తపట్నం: కొత్తపట్నంలోని బస్టాండ్ సెంటర్‌లో రోడ్డు మధ్యలో డివైడర్ నిర్మాణానికి మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒడా చైర్‌పర్సన్ శింగరాజు మీనావెంకట్రావు, ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చెరుకూరి వీరరాఘవరావు, గ్రామస్తులు గురువారం టెంకాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కొత్తపట్నం బస్టాండ్ రూపురేఖలు మారాయన్నారు. రూ.2.75 కోట్లతో మార్కెట్ యార్డ్ నుంచి కె.పల్లెపాలెం వరకు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయన్నారు. మీనావెంకట్రావు మాట్లాడుతూ బాలినేని శ్రీనివాసరెడ్డి సహకారం, ఆదేశాల మేరకు కొత్తపట్నం బస్టాండ్ సెంటర్‌కు ఒడా సాధారణ నిధులు రూ.47 లక్షలు మంజూరు చేశామన్నారు. డివైడర్, ప్లాంటేషన్, రౌండ్ సర్కిల్ వంటివి నిర్మాణం జరుగుతున్నాయన్నారు. అనంతరం వజ్జిరెడ్డిపాలెం సర్పంచ్ బద్దేల జాలిరెడ్డి ఆధ్వర్యంలో రూ.23.94 లక్షలతో రైతు భరోసా కేంద్రాన్ని బాలినేని శ్రీనివాసరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రూ.20.80 లక్షలతో ఏర్పాటు చేసిన హెల్త్ క్లినిక్ సెంటర్‌ను శింగరాజు మీనావెంకట్రావు ప్రారంభించారు. గ్రామస్తులతో సమస్యల గురించి మాట్లాడారు. కార్యక్రమంలో కొత్తపట్నం గ్రామ పార్టీ అధ్యక్షుడు బంకా శ్రీధర్, ఎంపీటీసీ సభ్యురాలు చలంచర్ల తిరుపతమ్మ, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, సొసైటీ అధ్యక్షుడు నాటారు తిరుపతిరెడ్డి, నాయకుడు పిచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీలు వాయల మోహన్‌రావు, బలగాని శ్రీనివాసరావు, తంబి కాంతారావు, కోడూరి శ్రీను, కట్టా శేఖర్‌బాబు, గొరవరపు శివాజీ, తంబి సురేష్, మరపాల సుధాకర్‌రెడ్డి, బేల్దారి నాగరాజు, తంబి వెంకటేశ్వర్లు, ఆర్.సుధాకర్‌రెడ్డి, రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఏఏను తక్షణమే రద్దు చేయాలి

ఒంగోలు: కేంద్ర ప్రభుత్వం అమలుచేసిన సిటిజన్ అమెండ్‌మెంట్ యాక్టు (సీఏఏ)ను తక్షణమే రద్దు చేయాలని సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ సత్తార్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక బిలాల్ నగర్ వద్ద సీఏఏ అమలుకు నిరసనగా ముస్లింలతో కలిసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పెద్దలు పాలనను గాలికి వదిలేసి మత కలహాలు, మసీదు, మందిరాలు లక్ష్యంగా చేసుకుని దేశంలో లౌకిక వాదానికి, ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు.

ఉపాధిలో విప్లవాత్మక మార్పులు

- ఏపీ ఐటీ అకాడమీ సీఈఓ రామకోటిరెడ్డి



మాట్లాడుతున్న డీవీ రామకోటిరెడ్డి

చీమకుర్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని ఏపీ ఐటీ అకాడమి సీఈఓ డీవీ రామకోటిరెడ్డి తెలిపారు. గురువారం చీమకుర్తిలోని బీవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో వాయిస్ ఆఫ్ ఏపీ ఐటీ అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సులో రామకోటిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా విద్యారంగంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీసుకొస్తున్న సంస్కరణల ఫలితంగా ఐటీ రంగానికి మహర్దశ ఏర్పడిందన్నారు. ఐటీ రంగంలో ఉద్యోగావకాశాలు పొందేందుకు నూతన కోర్సులు నేర్చుకోవాలని, అవసరమైన సాంకేతిక నైపుణ్యాలు మెరుగుపరుచుకోవాలని సూచించారు. అందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రాష్ట్రంలో పారిశ్రామిక రంగం మెరుగుపడుతోందని, ప్రభుత్వం దానికి ప్రోత్సాహం ఇస్తోందని అన్నారు. విద్యార్థులు నూతన సర్టిఫికేషన్ కోర్సులు చేయాలని, వాటి ద్వారా వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్యరత్నం, జిల్లా ఐటీ మేనేజర్ టీ మోహన్‌కృష్ణ, కాలేజీ ప్రిన్సిపాల్, ఏఓ, ప్లేస్‌మెంట్ స్టాఫ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

గుండ్లాపల్లి పాఠశాలలో రెండు వృత్తి విద్యా కోర్సులు



కుట్టుమిషన్లను పరిశీలిస్తున్న జిల్లా బాలికా అభివృద్ధి అధికారి ప్రమోద, హెచ్ఎం

మద్దిపాడు: మండలంలోని గుండ్లాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి రెండు వృత్తి విద్యాకోర్సులు మంజూరైనట్లు జిల్లా బాలికా అభివృద్ధి అధికారిణి ఎం.ప్రమోద తెలిపారు. గురువారం గుండ్లాపల్లి పాఠశాలకు ఆమె చేరుకుని అక్కడున్న మిషనరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థినులకు అప్రాల్ (టైలరింగ్), ఆటోమోటివ్ కోర్సు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన రికార్డులను ఆమె పరిశీలించారు. పదో తరగతి తర్వాత చదవడానికి అవకాశం లేని విద్యార్థులకు ఈ కోర్సులు ఉపయోగకరంగా ఉంటాయని, ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలని ఆమె కోరారు. వృత్తివిద్యా ఉపాధ్యాయులు లక్ష్మి, రాజుతో మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాస్తవమే మన బలం



ప్రజలతో మాట్లాడుతున్న బాలినేని శచీదేవి

- ప్రతిఒక్కరూ సంతోషంగా ఉండాలన్నదే వాసన్న ధ్యేయం
- మీ అందరి ఆనందం కోసం వాసన్న పడిన కష్టాన్ని గమనించండి
- మరోసారి గెలిపించేందుకు ప్రతిఒక్కరూ ముందుకురండి
- బాలినేని శచీదేవి, శ్రీకావ్య పిలుపు

ఒంగోలు: వాస్తవమే మన బలమని, తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి బాలినేని శచీదేవి, వారి కోడలు శ్రీకావ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక గోపాలనగరం, నీలంపాలెంలో మహిళలతో మమేకం-స్త్రీశక్తితో శచీదేవి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో సంక్షేమమే కాదని, అభివృద్ధిలోనూ మన ప్రభుత్వం ముందంజలో ఉందని అన్నారు. కానీ, ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను నమ్మించాలని చూస్తున్నాయన్నారు. గత ప్రభుత్వంలో పథకాలు పొందేందుకు అర్హత ఉన్నా కేవలం కొంతమందికే లభించేవని, అందులోనూ జన్మభూమి కమిటీ సిఫార్సులు తప్పనిసరని అన్నారు. కానీ నేడు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాల ద్వారా ప్రభుత్వం ఆర్థికసాయం చేస్తోందని, తద్వారా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ ఎంతోమంది ఆర్థికంగా లబ్ధిపొందుతున్న విషయాన్ని గమనించాలని అన్నారు. మహిళలకు చెప్పినట్లుగానే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేద ప్రజలకు నాలుగు విడతలుగా వైఎస్సార్ ఆసరాతోపాటు సున్నావడ్డీని కూడా సకాలంలో చెల్లించడం అందరికీ తెలిసిందేనన్నారు. గత ప్రభుత్వంలో మీకు డ్వాక్రా రుణాలు రద్దయ్యాయా.. లేదా..? అనేది పరిశీలించుకుని గత ప్రభుత్వాన్ని, ప్రస్తుత ప్రభుత్వ పనితీరును బేరీజు వేసుకుని ఓటు వేయాలన్నారు. తాము వాస్తవాలను మాత్రమే చెబుతున్నామని, తాము చెబుతున్న అభివృద్ధి అంతా కళ్లకు కనిపించేదేనని, ఎక్కడా గ్రాఫిక్స్ లేవని అన్నారు. సాక్ష్యంగా పరిశీలించుకుని వాసన్నను మరోసారి మంచి మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో 6వ డివిజన్ కార్పొరేటర్ చల్లా తిరుమలరావు, డివిజన్ అధ్యక్షుడు నాగబాబు, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు కటారి శంకర్, ఒంగోలు ఏఎంసీ చైర్మన్ కొఠారి రామచంద్రరావు, 3వ క్లస్టర్ అధ్యక్షుడు బొమ్మినేని మురళి, గంటా రామానాయుడు, కటారి సాయి, కటారి సాయి సంజీవ్, 5వ డివిజన్ కార్పొరేటర్ ఎందేటి పద్మావతి రంగారావు, 3వ డివిజన్ కార్పొరేటర్ గందు ధనలక్ష్మి, ఎందేటి వెంకట్రావు, 5వ డివిజన్ అధ్యక్షుడు చదలవాడ సత్యన్నారాయణరెడ్డి, జమ్ము శ్రీకాంత్, గుర్రం వెంకయ్య, ఆవుల జాలారాం, కటారి వెంకటేష్, పందరబోయిన పున్నారావు, తంజావూరు రాధ, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జోనల్, జిల్లా, నగర అధ్యక్షులు బడుగు ఇందిర, తమ్మినేని మాధవి, చింతగుంట్ల సువర్ణ, రాష్ట్ర కార్యదర్శి బైరెడ్డి అరుణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లీలాకుమారి, బేతపూడి రాజేశ్వరి, మాతాశిశు వైద్యశాల డైరెక్టర్ సాధం విజయలక్ష్మి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రాజిరెడ్డి, సేవాదళ్ నగర అధ్యక్షుడు వల్లెపు మురళి, ఒంగోలు బుజ్జి, తూము పద్మ, పుచ్చకాయల శ్రీలక్ష్మి, రవణమ్మ, వాణి, శ్రీదేవి, జానకి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి



ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిని సన్మానిస్తున్న నూతన పాలకవర్గం

ఒంగోలు మెట్రో: స్థానిక కొత్తపట్నం బస్టాండ్ దగ్గర తూర్పుపాలెం శివాలయం రాజరాజేశ్వర దేవస్థానం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. నూతనంగా ఎన్నుకోబడిన చైర్మన్ చాకిరి ధనుంజయ మాట్లాడుతూ తమకు స్వామివారి సేవ చేసుకునే అవకాశం కల్పించినందుకు ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి పాటుపడతామని చెప్పారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి పెద్దినేని అంజనీదేవి ప్రమాణ స్వీకారం చేయించారు. ముందుగా ఆలయ అర్చకులు దేవస్థాన పాలకవర్గానికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. రాజరాజేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే బాలినేనిని నూతన పాలకవర్గం వారు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత, ధర్మకర్తల మండలి నూతన సభ్యులు రేవలగడ్డ వెంకట శివప్రసాద్, కొమ్మినబోయిన నాగేశ్వరరావు, అన్నంగి సురేష్, శంకరశెట్టి వెంకట రమణ సుభాషిణి, తరిటి విజయ, చల్లా లక్ష్మీకాంతం, పసుపులేటి ఫణికుమారి, కఠారి అరుణ సంధ్య, ఎక్స్ అఫీషియో సభ్యుడు ఆమంచి వెంకట శివ మణికంఠ పాల్గొన్నారు.